LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో పదమూడు ఎల్విపిఇఐ శాస్త్రవేత్తలు పేర్కొనబడ్డారు**

*స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనం*

స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) లోని ప్రముఖ శాస్త్రవేత్తలు పన్నెండుమంది పేర్కొనబడ్డారు. ఈ విశిష్ట శాస్త్రవేత్తలు:

1. డా గుళ్ళపల్లి ఎన్ రావు
2. ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్
3. డా సావిత్రి శర్మ
4. ప్రొఫెసర్ జిల్ కీఫ్
5. డా ప్రశాంత్ గర్గ్
6. ప్రొఫెసర్/డా మొహమ్మద్ జావేద్ అలీ
7. డా అనిల్ కె మండల్
8. డా స్వాతి కలికి
9. డా రోహిత్ ఖన్నా
10. డా తారాప్రసాద్ దాస్
11. డా సయన్ బసు
12. డా రాజ నారాయణన్

అదనంగా, పరిశోధనా విభాగంలో డైరెక్టర్ ఎమిరిటస్ డా శివాజీ సిసింతి మైక్రోబయాలజీ రంగంలో గుర్తించబడ్డారు.

ఈ అద్భుతమైన విజయం ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల జాబితాలో వరుసగా నాలుగవ సంవత్సరం పేర్కొనబడటాన్ని సూచిస్తుంది. "రోగికి ప్రథమ స్థానం ఇవ్వడం మరియు అత్యున్నత నైతిక ప్రమాణాలను కొనసాగిస్తూ ఐక్యత మరియు కలసికట్టుతనం అనే మౌలిక విలువలపై ఎల్విపిఇఐలో పరిశోధన ఆధారపడి ఉన్నది. సంస్థ పరిశోధనా కార్యకలాపాలు కేవలం వైద్య అధ్యయనాలకు పరిమితం కాకుండా, ప్రజారోగ్యం, మౌలిక విజ్ఞానం, దృష్టి పరిశోధన, మరియు స్టెమ్ సెల్స్, జన్యు సవరణ, మరియు 3డి టిష్యూ ముద్రణతో కూడిన అత్యాధునిక అనువాద

అధ్యయనాలకు విస్తరించాయి" అన్నారు డా సయన్ బసు, పరిశోధన అధిపతి, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

ముఖ్యంగా, ఎల్విపిఇఐలోని ప్రముఖ శాస్త్రవేత్తలు ఏడుగురు వారి జీవితకాల అనులేఖనాల ఆధారంగా ఈ విశిష్టతకు అర్హులయ్యారు:

1. డా గుళ్ళపల్లి ఎన్ రావు, స్థాపకులు మరియు డిస్టింగ్విష్డ్ ఛైర్ ఆఫ్ ఐ హెల్త్
2. ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్, డైరెక్టర్ ఎమిరిటస్, రిసర్చ్
3. డా సావిత్రి శర్మ, డైరెక్టర్ ఎమిరిటస్, లాబొరేటరీ సర్వీసెస్
4. ప్రొఫెసర్ జిల్ కీఫ్, విజిటింగ్ ప్రొఫెసర్
5. డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు
6. ప్రొఫెసర్/డా మొహమ్మద్ జావేద్ అలీ, సీనియర్ ఆక్యులోప్లాస్టిక్ క్లినీషియన్ మరియు సైంటిస్ట్
7. డా అనిల్ కె మండల్, సీనియర్ గ్లకోమా క్లినీషియన్ మరియు సైంటిస్ట్

ఎల్విపిఇఐనుంచి ఐదుగురు ఇతర సీనియర్ వైద్యులు మరియు పరిశోధకులతో పాటు 2022 సంవత్సరంలో ఇటీవలి జీవితకాల అనులేఖనాల ఆధారంగా డా రావు, డా శర్మ, ప్రొఫెసర్ కీఫ్, డా గర్గ్, మరియు డా మండల్ ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల జాబితాలో పేర్కొనబడ్డారు:

1. డా స్వాతి కలికి, హెడ్, ఐ కాన్సర్ సర్వీసెస్
2. డా రోహిత్ ఖన్నా, డైరెక్టర్, పబ్లిక్ హెల్త్
3. డా తారాప్రసాద్ దాస్, ఎమిరిటస్ వైస్ ఛైర్
4. డా సయన్ బసు, డైరెక్టర్, రిసర్చ్
5. డా రాజ నారాయణన్, డైరెక్టర్, క్లినికల్ రిసర్చ్

మరింత అధ్యయన సంబంధిత సమాచారం: October 2023 data-update for "Updated science-wide author databases of standardized citation indicators" - Elsevier BV (digitalcommonsdata.com)

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని

అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

ఈ సంవత్సర ప్రారంభంలో ఆప్థల్మాలజీ (ఆరోగ్య) రంగంలో ఎస్సిఇమాగో ఇన్స్టిట్యూషన్స్ రాంకింగ్స్ 2023 ఎల్విపిఇఐని ప్రపంచవ్యాప్తంగా ఎనిమిదవ స్థానంలో శ్రేణీకరించింది. ఈ శ్రేణీకరణవలన పది అగ్రస్థాన ప్రపంచ నేత్ర పరిశోధనా సంస్థల జాబితాలో పేర్కొనబడిన ఏకైక భారతదేశ నేత్ర ఆరోగ్య సంస్థగా ఎల్విపిఇఐ నిలిచింది.